నవతులసీదళదామ
నవకువలయాభిరామ
నవ నవ లావణ్య సీమ
తిరువరంగధామ శ్యామ

౧. సురలకేని మునులకేని
దొరకరాని పదములాని
విరులతోడ చేరిచి నా
శిరసునుంచ నీవా దేవా

౨. కోరి కోరి రమ్మనినా
తీరా నీవేతెంచిన
ధారలైన అశ్రులా నీ
రూపు తోచదేమి స్వామి